108 అంబులెన్స్‌ను ప్రారంభించిన

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

**బూత్ స్థాయి సంస్థాగత ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోవాలి**




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 349 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 05 రూ - 03/- శుక్రవారం 13 డిసెంబర్ 2024



## సీఎం రేవంత్ రెడ్డి
# ఢిల్లీ పర్యటన

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో సీఎం భేటీ
- రాహుల్ గాంధీతో భేటీ అయ్యే అవకాశం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నారు.ఆయన పలువురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్? రెడ్డితో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?ను కూడా రేవంత్ రెడ్డి కలిశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్? పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీతో పాటు సీనియర్? నేతలను కూడా ఆయన కలిసే అవకాశం ఉంది. పీసీసీ కార్యవర్గం ఎంపిక, మంత్రివర్గ విస్తరణ అంశాలపై అధిష్ఠానంతో చర్చించే ఛాన్స్ ఉంది. రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్? ఎంపీలతో ఇవాళ రాత్రి రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించి పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్

- జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు సిద్దమైన కేంద్రం




**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్దమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్ %శీ% పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు.. అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు.. అంటే.. వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లూ పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో వివరాలు 2లో

## మంత్రివర్గ విస్తరణపై హైమాండ్‌దే నిర్ణయం

- మల్లు భట్టి విక్రమార్క




## ఛత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

- 12 మంది మావోయిస్టులు మృతి




## రైతుకు బేడీలు వేయడం అమానవీయం

- రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనం
- లగచర్ల రైతులకు అండగా ఉంటాం
- గవర్నర్ కూడా అంశంపై విచారణకు ఆదేశించాలి



**హైదరాబాద్,డిసెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** గుండెపోటుకు గురయిన లగచర్ల గిరిజన రైతు హీర్యా నాయక్‌కు బేడీలు వేయడం అమానవీయం, రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. జైలులో ఉన్న రైతు బిడ్డ హీర్యా నాయక్‌కు నిన్న గుండెల్లో నొప్పి వస్తే.. వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబసభ్యులకు చెప్పకుండా, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. ఆస్పత్రికి తరలించకుండా.. చికిత్స అందించకుండా అమానవీయంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్ గుండెపోటుకు గురవగా అతడిని బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ఖండిస్తూ హైదరాబాద్‌లోని నంది నగర్‌లో ఉన్న తన నివాసంలో కేటీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తోందని.. బేడీలు వేసి వివరాలు 2లో

## కోర్టులో మతపరమైన పిటిషన్ల నిరాకరణ

- మతపరమైన స్థలాలపై వ్యాజ్యాలను స్వీకరించకూడదు
- పెండింగ్ కేసులపైనా తీర్పులు ఇవ్వొద్దు!
- దిగువ న్యాయస్థానాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు






## పొరపాట్లకు తావులేకుండా సర్వే

- ఈనెల 31లోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి
- ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నాం
- సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం
- కలెక్టర్‌లతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్
- మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ
- ఇందిరమ్మ ఇండ్లపై ప్రభుత్వం వేగంగా అడుగులు
- దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధింపు

**హైదరాబాద్,డిసెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కలెక్టర్‌ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధించిన మంత్రి.. పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల పరిశీలనను పక డ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలు 2లో

## జైలులో గుండెపోటుకు గురయిన లగచర్ల రైతు

- బేడీలతోనే లగచర్ల రైతు ఆస్పత్రికి తరలింపు
-తెలంగాణ పోలీసులు మరో దారుణం
-ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ పార్టీ
-ఘటనపై పోలీసులపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరిక



# 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- వైద్య రంగానికి రాష్ట్ర సర్కార్ పెద్దపీట
- యాసంగిలో ప్రతి ఎకరానికి గోదావరి జలాలను అందించే బాధ్యత నాది





**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** లింగాల గణపురం మండల కేంద్రంలోని పి.హెచ్. సి సెంటర్ కు మంజూరైన నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పేదలకు వైద్య సేవలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, దీని ఫలితంగా పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందని అన్నారు.లింగాల గణపూర్ మండల పరిధిలోని ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అవసరమైనప్పుడు అంబులెన్స్?? సేవలు వినియోగమౌతాయని తెలిపారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిష్ణాతులైన వైద్యులను నియమించారని తెలిపారు. ప్రతి పీ హెచ్ సీ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రజలకు కావలసిన మందులు ప్రత్యేకించి మెయిల్, ఫిమేల్ వార్డులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడానికి త్వరలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించుకోబోతున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని ఆస్పత్రికి కేటాయించాలని కోరగా సీఎం రేవంత్ రెడ్డి మంజూరు ఇచ్చారని తెలియజేశారు. వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే నియోజకవర్గం లోని పేద ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మొత్తం తొమ్మిది ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని త్వరలో మరో 3 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. లింగాల గణపురం మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. యాసంగిలో ప్రతి ఎకరానికి గోదావరి జలాలను అందించే బాధ్యత నాదని ఎమ్మెల్యే అన్నారు. అందుకు సంబంధించిన పూడికతీత పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజలు అంబులెన్స్ సౌకర్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, వైద్య అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలి

- 14న గురుకుల హాస్టళ్లలో ప్రత్యేక కార్యక్రమం
- విద్యార్థుల తల్లులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**మల్లంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల్లో ఈనెల 14వ తేదీన నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ వేశ మందిరం లో గురుకుల హాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, కెజిబివి, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో ఈ నెల 14వ తేదీన జిల్లాలోని 84 వసతి గృహాల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచిందన్నారు. అదేవిధంగా 16 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200% పెంచిందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. విద్యార్థుల తల్లులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారి సమక్షంలో వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు. ప్రముఖులు వస్తారని లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. భోజనం క్వాలిటీ, క్వాన్టిటి పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లులకు వారి పిల్లల ఆహార అలవాట్లపై అవగాహన కల్పించడం, పౌష్టికాహారంపై శ్రద్ధ పెంచడం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ పండుగను పాఠశాలలలోనే కాకుండా విద్యార్థుల కుటుంబ సభ్యులు కూడా సంతోషంగా పాల్గొనేలా నిర్వహించాలని సూచించారు. ఏమి మెనూ ఇస్తున్నామో తల్లితండ్రులకు తెలియాలని, ఆ క్రమంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడి ఓ లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి సంస్థాగత ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోవాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12 (పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ ప్రతీ బూత్ లో నిర్వహించిన పార్టీ సభ్యత్వం మేరకు బూత్ కమిటీ కి ఎన్నికలు నిర్వహించేందుకు ఆయా బూత్ పరిధిలోని సీనియర్ నాయకులు పార్టీ నిర్దేశించిన ప్రకారం ఏర్పాట్లు చేసుకోవాలని బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బూత్ సభ్యత్వాలు, క్రియాశీల సభ్యుల సమాచార సేకరణ, సంస్థాగత ఎన్నికల విషయంలో మండలంలోని శక్తి కేంద్రాల ఇంచార్జి లతో మండల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా హాజరైన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ బూత్ లో జరిగిన సభ్యత్వం ప్రకారం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. క్రియాశీల సభ్యత్వాలకు సంబందించిన ఫారాలను జిల్లా పార్టీ కి అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు,సంఘటన పర్వ్ మండల ఇంచార్జి నర్సింహారాజు,మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, మోర్చా జిల్లా నాయకులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, ఎర్రోజు లక్ష్మణ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి,అరుకాల సత్యనారాయణ,బుడిగే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- జనవరి నెలలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధే నా ఏజెండా
- ఒక్క ఏడాది పాలనలోనే 750 కోట్ల అభివృద్ధి పనులకు జీవోలు తీసుకొచ్చా
- గత బిఆర్ఎస్ పాలనలో నియోజక వర్గం అభివృద్ధి జరగలేదు
- వచ్చే నాలుగేళ్లలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తా: ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ పీ.హెచ్. సీ కి మంజూరైన 108 సర్వీస్ అంబులెన్స్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలోని గ్రామీణప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 681 మంది వైద్యులను నియమించిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పలుమార్లు కలిసి వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. అందుకు ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని 100 పడకల ఆసుపత్రికి కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరగా.., వారు మంజూరు ఇచ్చినట్లు వెల్లడించారు. త్వరలో 45 కోట్లతో ఆసుపత్రి భవనాన్ని నిర్మించుకోబోతున్నామని తెలియజేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మొత్తం 9 పీ.హెచ్.సీ లు ఉన్నాయని, మరో 3 పీ.హెచ్.సీ లు చిల్పూరు, పెద్ద పెండ్యాల, కంచనపల్లికి రాబోతున్నాయని వెల్లడించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే దిశగా రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను త్వరలో నిర్మించుకోబోతున్నామని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టు కుంటానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధే నా ఏజెండా అని ఎమ్మెల్యే తెలిపారు. ఒక్క ఏడాది పాలనలోనే నియోజకవర్గ అభివృద్ధి పనులకు రూ. 750 కోట్ల జీవోలు తీసుకు వచ్చానన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏఒక్క నియోజకవర్గానికి ఇన్ని నిధులు రాలేదన్నారు. జనవరి నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా ఈ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోబోతున్నామని, అనంతరం భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో నియోజక వర్గం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. వచ్చే నాలుగేళ్లలో స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల యూత్ కాంగ్రెస్ నాయకుల ఎన్నిక

- వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్‌ను, టీంను సన్మానించిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనాసి క్రాంతి





**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యాన్ని పురస్కరించుకొని, నూతనంగా ఎన్నికైన జనగామ జిల్లా అసెంబ్లీ నియోజక వర్గ, మండల యువజన కాంగ్రెస్ కమిటీ ని జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనాసి క్రాంతి అభినందించారు. రాబోయే యువజన కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా వివిద హోదాల కోసం పోటీపడి, వివిధ స్థాయిలో ఎన్నికైన యువ నాయకులతో జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనాసి క్రాంతి ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు గెలుపొందిన అధ్యక్ష, కార్యదర్శులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కార్యదర్శులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# స్నేహితుడే అంతకుడు

- పోలిస్ ఎదుట లొంగిపోయిన నేరస్తుడు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 12,(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధి ఆర్జీకే కాలనీలో అనుమానా స్పద స్థితిలో మృతి చెందిన వ్యక్తిని అతడి స్నేహితుడే మద్యం మత్తులో హత మార్చినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కాప్రా, ఎల్లారెడ్డి గూడకు చెందిన మహిపాల్ యాదవ్, అహ్మద్ గూడ,రాజీవ్ గృహ కల్ప కాలనీకి చెందిన పృథ్వి ఇద్దరు స్నేహితులు. కాగా పృథ్వి కుషాయిగూడకు చెందిన ఓ అమ్మాయిని ఐదేళ్లుగా ప్రేమిస్తున్నాడు. తన లవర్ విషయాన్ని స్నేహితుడైన మహిపాల్ యాదవ్ కు ఇటివలే తెలియజేశాడు. దీంతో మహిపాల్ యాదవ్ పృథ్విని హేళన చేస్తూ ఆ అమ్మాయిని తాను ముందుగానే ప్రేమించానని తెలిపాడు. పృథ్వికి కోపం వచ్చింది. మహిపాల్ అన్న విషయాన్ని మనస్సులో పెట్టుకొని ఎలాగైనా హత మర్చాలనుకున్నాడు.1న పృథ్వి ఐదుగురు స్నేహితులతో కలిసి దమ్మాయిగూడలో మద్యం సేవించారు. మహిపాల్‌ను పని ఉందని హరిదాసుపల్లిలోని నిర్మాన్యుష ప్రాంతానికి తీసుకుని వచ్చి అక్కడ మద్యం సేవించారు. మద్యం మత్తులో పృథ్వి కత్తితో పొడిచి మహిపాల్ ను హతామర్చాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తుండగా, పృథ్వి తానే మహిపాల్ ను హత్య చేసినట్లు గురువారం ఉదయం పోలీసులకు సమాచారం ఇచ్చి లొంగిపోయినట్లు తెలిసింది.

# మోడల్ స్కూల్‌లను విద్యాశాఖలో విలీనం చేయాలి

- నిరసన వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు



**చిట్యాల, డిసెంబర్ 12 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల /కళాశాలలో, పి, ఎమ్, టి ఏ, ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్ టీచర్ అసోసియేషన్ పిలుపుమేరకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు మోడల్ స్కూల్లను విద్యాశాఖలో విలీనం చేయాలని 0 1 0 పద్దు ద్వారా తమకు వేతనాలు చెల్లించాలని నిరసన వ్యక్తం చేశారు.పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ,మేకల రమేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, నీలం రవీందర్, ధనలక్ష్మి, వాసాల వెంకటేశ్వర్లు, సమీరా,వాణి ఆయేషా, జోష్ణ, శివ, రాజు, శ్రీకాంత్, పాల్గొన్నారు

# గుండెపోటుతో మరణించిన ఆర్మీ జవాన్



**ఖానాపూరం, డిసెంబర్ 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలో వేపచెట్టుతండా గ్రామపంచాయతీలోని కోమటిపల్లి తండాలో ఆర్మీ జవాన్ గుగులోతు రమేష్ హార్ట్ ఎటాక్ తో మరణించడం జరిగింది. మృతునికి భార్య లలిత 35 సంవత్సరాలు కుమారుడు పది సంవత్సరాలు కుమార్తె వైష్ణవి ఏడు సంవత్సరాలు 13 సంవత్సరాలుగా ఆర్మీ ఉద్యోగం చేస్తున్న రమేష్ మరణం తండావాసులను దిగ్రాంతికి గురిచేసినాది. మృతుడు ప్రస్తుతం చత్తీస్గడ్ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్నాడు. విధి నిర్వహణలో ఉండంగా జవాన్ మృతి చెందడం జరిగింది. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

# మొక్క జొన్న పంట పరిశీలన

- మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్



**ఖానాపురం, డిసెంబర్ 13(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలం లోని మంగళవారిపేట రాగంపేట గ్రామాలలో మొక్కజొన్న పంటను పరిశీలించి, కత్తెర పురుగు నివారణ రైతులకు సూచించడం జరిగింది.పంట తొలిదశలో రసాయనిక పురుగు మందులు వాడకుండా మిత్రపురుగులను రక్షిస్తే అవి కత్తెర పురుగు పిల్లపురుగులను ఆహారంగా తిని పంటను కాపాడుతాయి. ఇసుక తొమ్మిది పాళ్ళు, ఒక పాలు సున్నం కలిపిన మిశ్రమాన్ని సుడుల్లో వేస్తె పురుగు చర్మం చినిగి మరణిస్తాయి.రసాయనిక పురుగు మందులైన క్లోరోపైర్ఫిస్ 20%ఈసి 500 మి. లీ. లేదా ఇమామెక్టిన్ బెంజోయెట్ 5SG 80గ్రా. లేదా స్పైనోసాడ్ 45ఎస్సి 60ఎం.ఎల్.లేదా లాండా సైలోత్రిన్ 20%ఈసి 200మి.లీ.ఒక ఎకరాకు సరిపడే 200 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది.ఈ క్షేత్ర సందర్శనలో మండల వ్యవసాయ అధికారి, భోగ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# ఓవర్ లోడ్‌తో వెళ్తున్న వాహనాలు పట్టించుకోని రవాణా శాఖ

**జగిత్యాల, డిసెంబర్ 12 (పీసిడబ్ల్యూన్యూస్):** జగిత్యాలజిల్లాలో సామర్థ్యానికి మించివాహనాల్లోలోడింగ్అధికలోడ్తోవెళు న్నవాహనాలతో రోడ్లుధ్వంసమవుతున్నాయి. రద్దీ ఎక్కువగా ఉండేజగిత్యాల ప్రాంతంలో ఓవర్ లోడ్ లారీలు, ట్రాక్టర్లతోరోడ్లన్నీదెబ్బతింటున్నాయి.దీనిపైఅధికారులునిమ్మకునీరె త్తినట్లువ్యవహరిస్తున్నారనిస్థానికప్రజలుఆరోపిస్తున్నారు. రవాణా శాఖ అధికారులు ఓవర్ లోడ్ వాహనాలను నియంత్రించాలని ప్రమాదాలు జరగకుండా కాపాడవచ్చుఅనిప్రజలుఅంటున్నారు.



## IAF నిర్వహణ గ్లోబల్ సదస్సులో పాల్గొన్న టిపిసిసి ప్రతినిధి మేనేని రోహిత్ రావు...




**హైదరాబాద్, డిసెంబర్ 12 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఇండియన్ అమెరికన్ ఫోరమ్ (IAF) ప్రెసిడెంట్ నిర్వహణ సారథ్యంలో జమీల్, వైస్ ప్రెసిడెంట్ శైలా రావు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ సదస్సు లో హాజరైన మన ప్రియతమ నాయకులు, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు. ఈ సదస్సులో భారతదేశ అభివృద్ధి లో గ్లోబల్ సిటీజన్స్ పాత్ర గురుంచి రోహిత్ రావు, చేసిన ప్రసంగం అందరిని ఆకట్టుకుంది.

## పిడిఎస్ రైస్‌ను పట్టుకున్న సివిల్ సప్లై,పత్రిక సోదరులు....



**పెద్దపల్లి జిల్లా,డిసెంబర్ 12(పీసీడబ్ల్యూ న్యూస్):** గురువారము పెద్దపల్లి జిల్లాలో పిడిఎస్ రైస్ 40 కింటాలు వ్యాన్లు తరలిస్తుండగా సివిల్ సప్లై అండ్ పత్రికా సోదరులు కలిసి వ్యాన్ ని రంగంపల్లిలో ఆపి దాన్ని చూడగా దాంట్లో పిడిఎస్ రైసు దొంగతనంగా వేరే చోటికి తీసుకుపోతున్న పట్టుకున్నారు పోలీస్ స్టేషన్ ఇన్ఫర్మేషన్ ఇచ్చినా తర్వాత పోలీసులు వచ్చి వ్యాన్ ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కి తరలించారు ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఇచ్చే బియ్యం ని వేరే దారి పట్టిస్తున్న అధికారుల మీద చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రేకుర్తి ఆసుపత్రిని సందర్శించిన లయన్స్ అంతర్జాతీయ ప్రతినిధి




**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని 18వ డివిజన్ లో లయన్స్ క్లబ్ రేకుర్తి కంటి ఆసుపత్రిని గురువారం లయన్స్ అంతర్జాతీయ ప్రతినిధి తాష హెడంరిచ్, నేత్ర వైద్యశాలను సందర్శించారు. అనంతరం లెన్సొమీటర్ పరికరాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత ఆసుపత్రిలోని పలు విభాగాలను సందర్శించి. ఆసుపత్రి పని విధానాన్ని, శుభ్రతను అభినందించారు. ఆసుపత్రికి లయన్స్ అంతర్జాతీయ సంస్థ ద్వారా సహకారం అందిస్తామని తెలియచేసారు.

## నూతన దంపతులను ఆశీర్వధించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

**చిట్యాల, డిసెంబర్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల వాస్తవ్యులు చి.క్యాతరాజు వంశీ వెడ్స్ చి.ల.సౌ హిమ శ్రీ గార్ల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.వారి వెంట చిట్యాల మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్,మాజీ ఎంపీటీసీ పిట్ట సురేందర్,సీనియర్ నాయకులు పాంద్రాల వీరాస్వామి, రవీందర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సన్నాలకు ప్రభుత్వమిచ్చే బోనస్ వెంటనే చెల్లించాలి

**• సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నన్ను సుధాకర్ రెడ్డి**



**కురవి, డిసెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులు పండించిన వారి సన్న వడ్లకు ధరతో పాటు ప్రభుత్వమిచ్చే బోనస్ కలిపి ఒకేసారి చెల్లించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.కురవి మండల కేంద్రంలో ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ బృందం సందర్శించి ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, సన్నాలకు ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను వెంటనే చెల్లించకుండా తీవ్ర జాప్యం జరుగుతుందని రైతులు తమ ఆవేదన వెలబుచ్చారని, వర్ష సూచన ఉన్నచో రైతులకు టార్ఫాళ్ల ను రైతులకు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కర్ణం రాజన్న బుర్ర సమ్మయ్య తురక రమేష్ కన్నె వెంకన్న బొల్లం ఉప్పల, సైదులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న 10 తులాల బంగారు ఆభరణాల అప్పగింత...



**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 12 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆటో లో ప్రయాణించి ఒక మహిళ తన హ్యాండ్ బ్యాగ్ పోగొట్టుకొని అందులో 10 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని, బుధవారం నాడు రాత్రి కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసిందని, గంటల వ్యవధిలోనే అట్టి ఆటోను గుర్తించి ఆభరణాలు బాధితురాలికి గురువారంనాడు అప్పగించామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం బొమ్మన గ్రామానికి చెందిన మామిడిపల్లి హేమశ్రీ (25) తన భర్త గణేష్ తో కలిసి కరీంనగర్ లోని ఒక పెళ్లి వేడుకకు హాజరైంది. తిరిగి జగిత్యాలకు వెళ్లేందుకు ఫంక్షన్ హాలు నుండి బస్ స్టాండ్ కు ఆటోలో ప్రయాణించింది. ఆటో దిగి బస్ స్టాండ్ లోకి వెళ్లిన మహిళ కొద్దిసేపటికి తన బ్యాగును ఆటోలోనే మరిచి దిగిందని గ్రహించి అందులో 10 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తన క్రైమ్ సిబ్బందిని అప్రమత్తం చేసి రెండు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల మరియు ఇతర సాంకేతిక ఆధారంగా ఆటోను గుర్తించిన పోలీసులు సంబంధిత ఆటో డ్రైవర్ నుండి బ్యాగును, అందులోని 10 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అట్టి బంగారు ఆభరణాలను గురువారం నాడు కరీంనగర్ అడిషనల్ డీసీపీ (శాంతిభద్రతలు) ఏ లక్ష్మీనారాయణ చేతులమీదుగా బాధితురాలికి అందజేశారు. బంగారు ఆభరణాలు గుర్తించి పట్టుకునేందుకు కృషి చేసిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, అతని సిబ్బంది అయిన క్రైమ్ కానిస్టేబుళ్లు కుమార్, సంపత్ లను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి గురువారం నాడు వారికి రివార్డులు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేయాలి

**• పిఆర్టియు తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనె శ్రీనివాస్**



**కరీంనగర్ జిల్లా,డిసెంబర్12(పీసీడబ్ల్యూ న్యూస్):** సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ ను వెంటనే ప్రకటించాలని పిఆర్టియు తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనె శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం రోజున సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి పి ఆర్ టి యు తెలంగాణ కరీంనగర్ జిల్లా శాఖ పక్షాన సంపూర్ణ మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గోనె శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన పే స్కేల్, జీవిత భీమా, హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు, వెలుగులు నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారికి పే స్కేల్ ప్రకటించి అందిస్తే వారు ఆనందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వానికి, ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్యనిర్వహణలో అంకితభావంతో పాల్గొంటారని పేర్కొన్నారు.సమ్మె శిబిరాన్ని పిఆర్టియు తెలంగాణ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల ఆనందం తదితరులు సందర్శించి సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షుడు గుండా రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, రవిచంద్ర, పాల్గొన్నారు.

## పాఠశాలలో బోరవెల్ వేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**కృతజ్ఞతలు తెలియజేసిన తీగల గుట్టపల్లి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు**





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బోర్ వెల్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు , స్థానిక కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు. తీగల గుట్టపల్లి లోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఎన్నో సంవత్సరాల నుండి బోర్ వాటర్ లేక పాఠశాల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతుండడంతో స్థానిక కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఇటీవల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై వెంటనే స్పందించినా మంత్రి బండి సంజయ్ అధికారులతో మాట్లాడి బోర్ మంజూరు చేయించారు.

## ఎస్సీ వర్గీకరణతో అన్ని కులాలకు న్యాయం జరగాలి

**• ఎస్సీ లోని 59 ఉప కులాలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలి • జిల్లా యూనిట్‌గా కల్పించే ఉద్యోగాలలో జిల్లా జనాభా దామషా ప్రకారమే రిజర్వేషన్ల శాతం అమలు చేయాలి • విలేకరుల సమావేశంలో టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ సోమచంద్రశేఖర్**




**ఖమ్మం, డిసెంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** వర్గీకరణతో ఎస్సీలోని అన్ని కులాలకు న్యాయం జరగాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ ప్రతిష్టంగా అమలుపరిచేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటుచేసి జిల్లాల వారీగా దళిత సంఘాలు, మేధావుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర జనాభాలో ఎస్సీలోని 59 ఉప కులాలకు వారి జనాభా దామోషా ప్రకారం రిజర్వేషన్ శాతం కల్పించాలన్నారు. జిల్లా యూనిట్ గా నియమించే ఎటువంటి ఉద్యోగాలలోనైనా జిల్లాలోని ఆయా ఎస్సీ కులాల జనాభా దామషా ప్రకారం రిజర్వేషన్ల శాతం అమలు చేయాలన్నారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, ప్రైవేటు రంగాలలో కూడా ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఎస్సీ అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలలో ఎస్సీ కులాలలో ఎక్కువ శాతం ఉన్నవారికి సీట్లు కేటాయించాలన్నారు. అదేవిధంగా నామినేటెడ్, దేవాలయ కమిటీలలో కూడా ఎస్సీ వర్గీకరణను పటిష్టంగా అమలుచేసే విధంగా చట్టం చేయాలని అన్నారు.**"తెలంగాణ ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు వినతి"** ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఎస్సీ వర్గీకరణపై అధ్యయన కోసం ఖమ్మం కు వచ్చిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు పైన తెలిపిన వివిధ అంశాలపై వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కస్తాల క్రాంతి కుమార్, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తోళ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం కబ్రిస్తాన్ స్థలాన్ని సందర్శించిన ఎస్ఆర్ఎస్పి అధికారులు...

**• హుజురాబాద్ డివిజన్ మస్జీద్ అండ్ ఈద్గా ఖబరస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించిన అధికార యంత్రాంగం**



**హుజురాబాద్,డిసెంబర్ 12 (పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డిపేట్ గ్రామంలో నివసిస్తున్న ముస్లిం సోదరులకు మరియు సోదరీలకు మరణించిన వారిని ఖనాన బొంద పెట్టడానికి స్థలము లేక అక్కడి ముస్లిం సోదరులు చాలా ఇబ్బందులు పడుతూ ఉంటే గత గ్రామపంచాయతీ తీర్మానం చేసి మరియు స్థానిక ప్రజలు కూడా అందరూ సంతకాలు చేసి పోతిరెడ్డి పేట ముస్లిం సోదరులకు తీర్మానం కాపీ అందించటంతో ఆ గ్రామంలో చనిపోయిన వారిని డీసీఎం 15 ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ పోతిరెడ్డిపేట్ శివారులో గల ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ అపోషన్లో రెండు కాలువల మధ్య ఉన్న సర్కార్ భూమిలో 8 గుంటల ప్రభుత్వ స్థలాన్ని పోతిరెడ్డి పేట గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి వరి స్థానిక ప్రజలందరూ సంపూర్ణంగా మద్దతు సంతకాలు పెట్టి అక్కడి ముస్లింలకు ఆ తీర్మానం కాపీ అప్పగించడం జరిగింది అప్పటినుండి స్థానిక ముస్లిం సోదరులు అదే స్థలములో చనిపోయిన వారిని ఖనన బొంద పెట్టటం జరుగుతుంది కనుక ఆ గ్రామంలోని ముస్లిం సోదరులకు ఖబరస్థాన్ స్థలము లేదు కనుక పోతిరెడ్డిపేట గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు స్థానిక ప్రజలు సంతకాలు పెట్టి సంపూర్ణంగా మద్దతు ఈ భూమిలో మీ ముస్లిం సోదరులు చనిపోయినచో వారిని ఇక్కడే ఖననా బొంద పెట్టటం చేసుకోండి అని ఆ గ్రామంలో ఉన్న వారందరూ చెప్పటంతో ఆ స్థలంలోనే ఖనాన బోందబెట్టటం జరుగుతుంది అందుకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ హుజురాబాద్ డివిజన్ రెవిన్యూ అధికారి బి రమేష్ బాబు హుజురాబాద్ తాసిల్దార్ కనకయ్య చొరవ తీసుకొని ఆ ఎనిమిది గుంటల ప్రభుత్వ స్థలాన్ని పట్టా సర్టిఫికేట్ గా అక్కడి ముస్లింలకు అందించాలని హుజురాబాద్ డివిజన్ మస్జీద్ ఈద్గా ఖబ్రస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ గురువారం రోజు అందరు అధికారులకు విజ్ఞప్తి చేశారు ఈ సమస్యను జిల్లా అధికారులు రెవిన్యూ డివిజన్ అధికారులు చొరవ తీసుకొని వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు మా కమిటీ తరఫున మేము ఇచ్చిన రెప్రజెంటేషన్ మీద అధికారులు అందరూ సందర్శించి సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తున్న అధికారులు అందరికీ ఆ గ్రామ ప్రజలకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల,డిసెంబర్ 12 (పీసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్ధండిగ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఏ విధంగా సర్వే చేస్తున్నారని సిబ్బందినిఅడిగి తెలుసుకున్నారు. అయన వెంట ఆర్డీవో జివాకర్రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ఇంజినీరింగ్ అధికారిరాజేశ్వర్, తహశీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.



